



షణ్ముఖ

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక






సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 29 మార్చి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-


## అత్యంత శక్తిమంతుల జాబితాలో

# సీఎం రేవంత్ రెడ్డి

### 2025 సంవత్సరానికి ద ఇండియన్ ఎక్స్‌ప్రెస్ జాబితా

### వంద మంది అత్యంత శక్తిమంతుల్లో 28వ స్థానం

### గతేడాదితో పోల్చితే 11స్థానాలు మెరుగైన సీఎం స్థానం



**ఢిల్లీ**

తన పరిపాలనా నైపుణ్యం.. ప్రభావంతమైన రాజకీయంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత శక్తిమంతమైన నాయకునిగా నిలిచారు. ద ఇండియన్ ఎక్స్‌ప్రెస్ 2025 సంవత్సరానికి సంబంధించి దేశంలోని వివిధ రంగాల్లో అత్యధిక శక్తిమంతులైన 100 మంది ప్రముఖులతో జాబితా విడుదల చేసింది. ఈ జాబితాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 28వ స్థానం దక్కించుకున్నారు. 2024 సంవత్సరపు జాబితాలో 39 స్థానంలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడాది కాలంలోనే ఏకంగా 11 స్థానాలు ఎగబాకి 28వ స్థానానికి చేరుకోవడం విశేషం. దేశంలో రాజకీయ, వ్యాపార, క్రీడా, వినోద రంగాల్లో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులు ఈ జాబితాలో ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర పాలనలో తీసుకువచ్చిన మార్పులు, వ్యూహాత్మక రాజకీయ కార్యకలాపాలు, దేశవ్యాప్తంగా ఇండియా కూటమిలో పోషిస్తున్న ప్రముఖమైన పాత్రతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ గుర్తింపు లభించింది. తనదైన దూకుడుతో భారత రాజకీయాల్లో ఆయన చూపుతున్న ప్రభావం, నాయకత్వ లక్షణాలతో ఆయన ర్యాంకు మెరుగుపడింది. ఒక ప్రాంతీయ నాయకుడినే కాకుండా దేశంలోనే అత్యంత శక్తిమంతమైన, చురుకైన ముఖ్యమంత్రుల్లో ఒకరిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిర్భవించారు. ఈ జాబితాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇండియా కూటమిలోని ఇతర ప్రముఖులైన సీఎంల సరసన నిలిపింది. ప్రాంతీయ అవసరాలను జాతీయ ప్రాధాన్యతలతో సమన్వయం చేయగలిగిన మేధో సంపత్తి, వ్యూహాత్మక దృక్పథం రేవంత్ రెడ్డిని కీలక నాయకునిగా నిలిపేలా చేశాయి. - మిగతా 2లో

## పదేండ్ల కేసీఆర్ పాలనలో

# సౌ'భాగ్యనగరం'



- 15 నెలల అసమర్థ కాంగ్రెస్ పాలనలో అ'భాగ్యనగరం'
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో నగరంలో ఇండ్ల కొనుగోళ్లు తగ్గాయి
- అన్నదాతలే కాదు అమాయక రియల్ వ్యాపారులు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చింది



## మయన్మార్‌ను కుదిపేసిన భూకంపం

- మయన్మార్‌ను అన్ని విధాలుగా ఆదుకుంటాం : ప్రధాని మోదీ
- భూకంపంపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి
- మయన్మార్, థాయ్‌లాండ్‌లను భూకంపం కుదిపేసింది
- భూకంపం ధాటికి భవనాలు ఊగాయి
- బహుళజాతి భవనాలు నేల మట్టమయ్యాయి.

## ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్

# వేగవంతం చేయాలి

- బేస్‌మెంట్ పూర్తయిన ఇండ్లకు తక్షణమే చెల్లింపులు
- ఏ గ్రామంలోనూ తాగునీటి సమస్య రావొద్దు
- జూన్ చివరినాటికి వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులు పూర్తికావాలి
- మడికొండ డంపింగ్ యార్డుకు శాశ్వత పరిష్కారం
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




**హైదరాబాద్**

పైలట్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని , బేస్‌మెంట్ పూర్తయిన ఇండ్లకు తక్షణం చెల్లింపులు జరపాలని వరంగల్ జిల్లా ఇన్ ఛార్జి , రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం సచివాలయం లో వరంగల్ స్మార్ట్ సిటీ పనులు , వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, త్రాగునీరు, ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై పంచాయితీ రాజ్ శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క, అటవీ , దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా శాసనసభ్యులు, కలెక్టర్లు తదితర అధికారులు పాల్గొన్నారు. - మిగతా 2లో

# ఆ ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా కల్పించలేం

- తేల్చిచెప్పిన కేంద్ర ప్రభుత్వం
- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ ప్రాజెక్టు ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వం వెనక్కు పంపింది.
- రెండు రాష్ట్రాల మధ్య ప్రస్తుత వివాదం సుప్రీంకోర్టులో ఉందని స్పష్టం
- కృష్ణా ట్రిబ్యునల్2 ఇందుకు సంబంధించిన విచారణ చేపడుతోంది
- ఈ ప్రాజెక్టు టెక్నో ఎకనామిక్ రిపోర్ట్‌ను పరిగణనలోకి తీసుకోవడం సాధ్యం కాదు



**ఢిల్లీ:**

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ ప్రాజెక్టు ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం వెనక్కు పంపింది. కృష్ణా నదీ జలాల వినియోగంపై రెండు రాష్ట్రాల మధ్య ప్రస్తుత వివాదం సుప్రీంకోర్టులో ఉందని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. కృష్ణా ట్రిబ్యునల్2 ఇందుకు సంబంధించిన విచారణ చేపడుతోందని కేంద్ర జలశక్తి శాఖ అధికారులు ప్రస్తావించారు. కోర్టు వివాదం నేపథ్యంలో.. ఈ ప్రాజెక్టు టెక్నో ఎకనామిక్ రిపోర్ట్‌ను పరిగణనలోకి తీసుకోవడం సాధ్యం కాదని కేంద్ర జలశక్తి శాఖ తేల్చిచెప్పింది. ఈ నేపథ్యంలో ప్రతిపాదనలు తెలంగాణ రాష్ట్రానికి తిరిగి పంపినట్లు లోక్‌సభలో కేంద్రం తెలిపింది. 2022 సెప్టెంబర్‌లో ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర జల సంఘానికి ప్రతిపాదనలు పంపిందని కేంద్ర ప్రభుత్వం గుర్తుచేసింది. 2024 డిసెంబర్‌లో ఈ ప్రతిపాదనలు తిప్పి పంపామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. లోక్‌సభలో - మిగతా 2లో

## కేంద్రం సంచలనం..
## ఇక మీ మెసెజ్‌లు అన్నీ చదివేస్తారు

- మీ అకౌంట్ ఖాతాలకు వాట్సప్, ఈ మెయిల్‌తోపాటు టెలిగ్రాఫ్‌ను యాక్సెస్ చేసుకోవచ్చు
- ఆదాయపు పన్ను బిల్లు - 2025ను అనుసరించి ఈ తరహా చర్యలు ఉంటాయి
- క్రిప్టోకరెన్సీ వంటి వర్చువల్ ఆస్తులు విస్మరించబడకుండా చూసుకోవడానికి ఇది సహాయపడుతుంది



# ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వేగవంతం చేయాలి

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఈ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతా అంశమని దీనిని దృష్టిలో పెట్టుకొని కలెక్టర్లు పనిచేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం నాలుగు విడతలలో చెల్లింపులు చేస్తుందని, మొదటి విడతలో బేస్ మెంట్ లెవెల్ పూర్తయిన ఇండ్లకు లక్ష రూపాయిలు ఇస్తుందని, బేస్ మెంట్ పూర్తయిన ఇండ్ల వివరాలను హౌసింగ్ విభాగానికి పంపిస్తే తక్షణమే చెల్లింపులు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్ధిదారులకు ఇప్పటివరకు కేటాయించని 2 బిహెచ్‌కే ఇండ్లను కేటాయించాలని అలాగే మొండి గోడలతో ఉన్న ఇండ్లను పూర్తిచేయడానికి కాంట్రాక్టర్ ముందుకు రాని పక్షంలో లబ్ధిదారులే ఆ ఇండ్లను పూర్తిచేసుకోవడానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని లబ్ధిదారులను ఎంపిక చేసి ఇండ్లను కేటాయించాలని సూచించారు. వేసవి కాలంలో ఏ గ్రామంలో పట్టణంలోగానీ త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి. ప్రధానంగా జిల్లా కలెక్టర్లు ఈ అంశానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా అధికారులతో సమన్వయం చేసుకొని అధికారులు వారంలో మూడు రోజులు గ్రామాల్లో పర్యటించాలని సూచించారు. వచ్చే మూడు నెలలు చాలా కీలకమని ప్రజలకు ఎక్కగా త్రాగునీటి గురించి ఇబ్బంది కలగకుండా నీళ్లు రావడం లేదన్న విమర్శ రాకుండా పనిచేయాలన్నారు. నీటికొరత ఉన్న ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు సరఫరా చేయడం, చెడిపోయిన బోర్లు, హ్యాండ్ పంప్ లను తక్షణం మరమ్మతులు చేపట్టాలని సూచించారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భవన



నిర్మాణ పనులను రెండు నెలల్లో పూర్తిచేసి ఆ తర్వాత మరో నెలరోజుల్లో వైద్య సేవలకు అవసరమైన పరికరాలను అమర్చి జూన్ చివరినాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలి. ఈ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. మడికొండ డంపింగ్ యార్డు సమస్యకు వారం రోజుల్లో తాత్కాలిక పరిష్కారం చూపించి ఆ తర్వాత శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దీనికి సంబంధించి సిడిఎంఎ డైరెక్టర్ శ్రీదేవిని స్వయంగా అక్కడ పర్యటించి పరిష్కార మార్గాలను సూచించాలని ఆదేశించారు. వరంగల్, కరీంనగర్ రహదారి ప్రాంతంలో శాశ్వత డంపింగ్ యార్డు కోసం 150 నుంచి 200 ఎకరాల భూమిని సేకరించాలని కలెక్టర్లను ఆదేశించారు. వరంగల్ భద్రకాళి చెరువు పూడికతీత పనులను ఎట్టిపరిస్థితులలోను వర్షాకాలం ప్రారంభమయ్యేలోపు పూర్తిచేయాలన్నారు. వరంగల్ స్మార్ట్ సిటీ పనుల విషయంలో అధికారులు ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు కడియం శ్రీహరి, నాయని రాజేందర్, యశస్విని రెడ్డి, దొంతి మాధవరెడ్డి, నాగరాజు, మురళీనాయక్, రామచంద్ర నాయక్, రేవూరి ప్రకాష్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్, ఆర్ అండ్ బి సెక్రెటరీ హరిచందన, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.

# కేబినెట్‌కు ఎస్సీ వర్గీకరణ గండం

హైదరాబాద్ : తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు కాంగ్రెస్ అధిష్ఠానం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఎవరెవరికి బెర్తులు దక్కబోతున్నాయో పేర్లు కూడా ప్రకటిస్తారంటూ ప్రచారం జరుగుతోన్న వేళ క్లైమాక్స్‌లో ట్విస్ట్ రేంజ్‌లో..హస్తం పార్టీలో మాల,మాదిగల పంచాయితీ షురూ అయింది. ఇప్పటికే మాలలకు పలు పదవులు ఇచ్చారని, మళ్లీ వారికే ఇస్తామంటే ఎలా అంటూ అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు మాదిగ వర్గం ఎమ్మెల్యేలు. తమ వర్గానికి కూడా అవకాశం ఇవ్వాలంటూ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నట్టు తెలుస్తోంది.ఈ క్రమంలో పలువురు మాదిగ వర్గం ఎమ్మెల్యేలు అధిష్ఠానం పెద్దల దగ్గర విన్నవించేందుకు ఢిల్లీకి వెళ్తున్నట్లు టాక్. ఇప్పటికే ఏఐసీసీ చీఫ్ మల్లిఖార్జున ఖర్గే, ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్, కేసీ వేణుగోపాల్‌తో పాటు రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌కు లేఖ రాశారు కాంగ్రెస్ ఎస్సీ ఎమ్మెల్యేలు. అడ్లూరి లక్ష్మణ్, కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం,మందుల సామేలు, కాలే యాదయ్య లాంటి శాసనసభ్యులు..క్యాబినెట్‌లో మాదిగలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.కాంగ్రెస్‌లో మాల సామాజిక వర్గానికి పదవులు ఎక్కువగా ఇచ్చారనే చర్చ ఉన్ననేపథ్యంలో వారికి ఇంకా ఎన్ని పదవులు ఇస్తారని మాదిగ ఎమ్మెల్యేలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఆ వర్గానికి ఓ మంత్రి పదవి స్పీకర్ పోస్ట్ ఇచ్చారని..ఎస్సీ కోటాలో మూడు లోక్‌సభ సీట్లు ఉంటే రెండు మాలలకే ఇచ్చారని అభ్యంతరం తెలుపుతున్నారు.అంతేకాదు.. లేటెస్ట్‌గా ఎమ్మెల్సీ కోటా ఎమ్మెల్సీల్లోనూ మాల వర్గానికే అవకాశం ఇచ్చారని ..ఈసారి తమకు కచ్చితంగా క్యాబినెట్‌లో చోటు కల్పించాలని కోరుతున్నారట.అయితే చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌కు మంత్రివర్గంలో చోటు కల్పిస్తారన్న ప్రచారం జరుగుతుండటంతోనే మాదిగ ఎమ్మెల్యేలు అలర్ట్ అయినట్లు తెలుస్తోంది. ఒకే కుటుంబంలో రెండు ఎమ్మెల్యే పదవులు, ఒక ఎంపీ పదవి ఇవ్వడమే కాక మళ్లీ మంత్రి పదవి ఇస్తే ప్రజలకు, పార్టీ క్యాడర్‌కు తప్పుడు సంకేతాలు వెళ్తాయని అంటున్నారట మాదిగ వర్గం ఎమ్మెల్యేలు.అయితే మొన్నటి వరకు మాల, మాదిగల మధ్య వర్గీకరణ గొడవ నడిచింది. ఈ నేపథ్యంలో మాదిగలు లక్ష డప్పులతో నిరసన తెలిపేందుకు ప్లాన్ చేశారు. అంతలోపే మాలల సభలు నిర్వహించారు వివేక్. ఆయనలా సభలు పెట్టడం..మాదిగ వర్గం ప్రజా



ప్రతినిధులకు నచ్చలేదు. అదే టైమ్‌లో కాంగ్రెస్ పార్టీలో మాల వర్సెస్ మాదిగా పంచాయితీ పీక్ లెవల్‌కు చేరింది.ఒకానొక టైమ్‌లో వివేక్ టార్గెట్‌గా పలువురు మాదిగ వర్గానికి చెందిన నేతలు విమర్శల దాడి చేశారు. ఆ తర్వాత తెలంగాణ సర్కార్ ఎస్సీ వర్గీకరణకు ఓకే చెప్పడంతో వివాదం ముగిసిందనుకున్నారు. ఇంతలోనే మంత్రివర్గ విస్తరణ జరగబోతోందన్న ప్రచారంతో పాటు..ఎమ్మెల్యే వివేక్ పేరు మంత్రి పదవి రేసులో తెరమీదకు రావడంతో మాదిగ వర్గం ఎమ్మెల్యేలు గళమెత్తడం చర్చనీయాంశంగా మారింది.ఇక మాల, మాదిగ పంచాయితీ ఇలా ఉంటే..మైనార్టీ కోటా కింద మంత్రివర్గంలో ఓ బెర్త్ కల్పించాలని భావిస్తున్నారట. ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్‌కు అవకాశం ఇవ్వాలని అనుకుంటున్నారట. అయితే అమీర్ అలీ ఖాన్‌కు ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్‌తో సఖ్యత లేదని..అమీర్‌కు మంత్రి పదవి ఇస్తామంటే అసద్ అభ్యంతరం తెలుపుతున్నారని ప్రచారం జరుగుతోంది. దీంతో ఎంఐఎంతో గ్యాప్ పెంచుకోవడం ఎందుకని..మైనార్టీ కోటాలో క్యాబినెట్‌లోకి ఇప్పుడు ఎవరినీ తీసుకోవద్దని భావిస్తున్నారట సీఎం రేవంత్.మైనార్టీ కోటాలో అజారుద్దీన్‌తో పాటు నాంపల్లి నేత ఫిరోజ్ ఖాన్ పేర్లు వినిపిస్తున్నా..ఫిరోజ్‌ఖాన్ అంటే కూడా అసద్‌కు పొసగదు. ఇక అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకోవాలంటే ఆయనను ఎమ్మెల్సీ చేయాల్సి ఉంటుంది. ఇదంతా అయ్యే పని కాదని..ప్రస్తుతానికి మైనార్టీ కోటా మ్యాటర్ పక్కాకు పెట్టాలని అనుకుంటున్నారట. దాంతో మైనార్టీ వర్గం నేతల నుంచి అసంతృప్తి, అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నట్లు తెలుస్తోంది. ఆల్మోస్ట్ కంప్లీట్ అయిపోయిందనుకున్న క్యాబినెట్ విస్తరణ.. ఈ రెండు వర్గాల అభ్యంతరాలతో మళ్లీ మొదటికి వస్తుందా అనే చర్చ జరుగుతోంది. మైనార్టీ కోటాలో ఎవరినీ తీసుకోకపోయినా..లేక వివేక్‌కు లాస్ట్ మినిట్‌లో మినిస్ట్రీ మిస్ అయినా..అసంతృప్తి తప్పదని అంచనా వేస్తున్నారట. క్యాబినెట్ విస్తరణ ఎపిసోడ్ క్లైమాక్స్‌కు చేరిన వేళ వస్తున్న అభ్యంతరాలను..కాంగ్రెస్ పెద్దలు, అధిష్టానం ఎలా సెట్ చేస్తారో చూడాలి మరి.

# అప్పులపై కాంగ్రెస్ అబద్దాల తిప్పలు

హైదరాబాద్ : అప్పులపై కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారం చేయడానికి ఎన్ని తిప్పలు పడుతున్నా పటాపంచలువుతున్నాయని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. అప్పులపై కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం పార్లమెంటు సాక్షిగా బయటపడిందని తెలిపారు. రాష్ట్ర అప్పులు మొత్తం రూ. 4 లక్షల 42 వేల కోట్లు అని పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం దాన్ని రెండింతలు చేసి రూ 8 లక్షల కోట్లు అప్పులు చేశామని దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు.శుక్రవారం నాడు సహచర ఎమ్మెల్సీలతో కలిసి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శాసన మండలి ఆవరణలో విలేకరులతో మాట్లాడారు.అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ... ఇప్పటికైనా నిజాలు చెప్పాలని సూచించారు. అబద్దాలు చెబుతున్నామని కాంగ్రెస్ పార్టీ ఒప్పుకుంటే మర్యాదగా ఉంటుందని, లేదంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. 15 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన భారీ అప్పులపై ప్రజల దృష్టిని మళ్లించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ నాటకాలకు తెరలేపారని మండిపడ్డారు.కాళేశ్వరం బ్యారేజీలు కూలిపోతాయన్నదానిలో



వాస్తవం లేదని స్వయంగా ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శాసన సభలో చెప్పారని, మరి ఆ ప్రాజెక్టులను వినియోగించుకొని సాగుకు నీళ్లు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. పంటలు ఎండిపోతున్నా కూడా పంతానికి పోయి రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం కన్నీళ్లు మిగిలిస్తున్నదని విమర్శించారు. నీళ్లు ఇవ్వగలిగి ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం కాదా ? అని నిలదీశారు.ఏప్రిల్ 27న ఎల్కతుర్తి వద్ద బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవం జరుగుతుందని, మహాకుంభమేళ తరహాలో జరగబోయే రజతోత్సవ సభలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనాలని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ చరిత్రలో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవం చిరస్థాయిగా నిలుస్తుందని తెలిపారు. ఇక శాసన మండలిలో ప్రజల గొంతుకగా బీఆర్ఎస్ వ్యవహరించిందని, సమన్వయంతో అన్ని అవకాశాలను వాడుకొని ప్రభుత్వాన్ని ప్రశ్నించామని వివరించారు. అన్ని చర్చల్లో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టామని, ప్రజలు, రైతులు, మహిళలు వంటి అన్ని సమస్యలపై గళమెత్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుపై ప్రతీ రోజూ వినూత్న రీతిలో నిరసనలు తెలియజేశామని, కేసీఆర్ పై ముఖ్యమంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలపై కూడా సభలో నిరసన తెలిపామని గుర్తు చేశారు. ఫీజు రియింబర్స్ మెంట్ పై మేము చేసిన పోరాటానికి దిగొచ్చిందని, ఎప్పటికప్పుడు ఫీజు రియింబర్స్ మెంట్ నిధులను విడుదల చేస్తామని మండలి సాక్షిగా ముఖ్యమంత్రి ప్రకటించారని, ఈ ప్రకటన అమలయ్యే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.

## ఆ ప్రాజెక్ట్‌కు జాతీయ హెూదా కల్పించలేం..

-మొదటిపేజీ తరువాయి

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ ప్రాజెక్టు విషయంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్న అడిగారు. ఈ ప్రశ్నకు జలశక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

## అత్యంత శక్తిమంతుల జాబితాలో సీఎం రేవంత్ రెడ్డి

-మొదటిపేజీ తరువాయి

శక్తిమంతులైె వంద మంది జాబితాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మొదటి 10 స్థానాల్లో ఉన్నారు.

### విధానపరమైన నిర్ణయాలతో...

రైతు కుటుంబాలకు రూ. 21 వేల కోట్ల రుణ మాఫీ చేయడం, క్వింటాల్ ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వడం, మహిళా స్వయం సహాయక సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ బంక్‌లు, ప్రీమియం రిటైల్ స్టోర్ల వంటి వ్యాపార అవకాశాలను కల్పించడం, యువతను నిపుణులుగా తీర్చిదిద్దే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, ట్రాఫిక్ పోలీస్ విభాగంలో ట్రాన్స్‌జెండర్‌ల నియామకం వంటి అనేక విధానపరమైన వినూత్న నిర్ణయాలు దేశవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజాదరణ పెరగడానికి కారణమయ్యాయి. నియోజకవర్గాల పునర్విభజనపై చెన్నై సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తం చేసిన దృఢమైన అభిప్రాయాలు కూడా ఆయనకు జాతీయ స్థాయిలో ప్రాధాన్యం దక్కేలా చేశాయి. పారదర్శకమైన పాలన, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కట్టుబడినందునే ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ అత్యంత శక్తిమంతుల జాబితా–2025లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గుర్తింపు లభించిందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ అన్నారు. ఈ గుర్తింపుతో దేశ, తెలంగాణ ప్రజల పట్ల ముఖ్యమంత్రి గారి బాధ్యతను మరింత పెంచిందని ఆయన పేర్కొన్నారు. భారతీయ శక్తిమంతులైన జాబితాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చోటు లభించడం భారత రాజకీయాల్లో కీలక మార్పునకు సంకేతమని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ప్రాంతీయ నేతలు ఇప్పుడు జాతీయ విధానాల రూపకల్పనలో మరింత ప్రభావం చూపుతున్నారనడానికి ఇదే నిదర్శమని వారు పేర్కొన్నారు.

## పదేండ్ల కేసీఆర్ పాలనలో సౌ'భాగ్యనగరం'



హైదరాబాద్: పదేండ్ల కేసీఆర్ పాలనలో సౌభాగ్యనగరంగా ఉన్న హైదరాబాద్ 15 నెలల అసమర్థ కాంగ్రెస్ ఏలుబడిలో అభాగ్యనగరంగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో నగరంలో ఇండ్ల కొనుగోళ్లు తగ్గాయని విమర్శించారు. అమ్మకాలు జరగకపోవడంతో రియల్టర్లు ఆందోళనలో ఉన్నారని చెప్పారు. అన్నదాతలే కాదు అమాయక రియల్ వ్యాపారులు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. కూల్చడం కాదు కట్టడం నేర్చుకోవాలని, అబద్ధాలు చెప్పడం కాదు అభివృద్ధి చేయడం నేర్చుకోవాలని కాంగ్రెస్ పాలకులకు చురకలంటించారు. 'పదేళ్ల కేసీఆర్ పాలనలో సౌ'భాగ్యనగరం'.. 15 నెలల అసమర్థ కాంగ్రెస్ పాలనలో అ'భాగ్యనగరం'. హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో హైదరాబాద్‌లో తగ్గిన ఇండ్ల కొనుగోళు .. పేదల ఇండ్ల పైకి బుల్డోజర్లు, పెద్దల ఆస్తులతో సెటిల్మెంట్లు. రియల్ ధమాల్.. ఇన్ఫ్రా సజీవ సమాధి. మూసీ, హైడ్రా పేరుతో మూటలు కడుతున్న కాంగ్రెస్ గద్దలు. అమ్మకాలు జరగక ఆందోళనలో రియల్టర్లు. అన్నదాతలే కాదు అమాయక రియల్ వ్యాపారులు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి. హైదరాబాద్‌లో గత త్రైమాసికంలో 49 శాతం తగ్గిన ఇళ్ల విక్రయాలు. ఆఫీస్ లీజింగ్ కూడా అధఃపాతాళానికి. 2025 జనవరి–మార్చి మధ్య 41 శాతం తగ్గుదల. కాంగ్రెస్ సర్కార్ దూరదృష్టి లేని, అసమర్థ విధానాలే ఈ పతనానికి కారణం. కూల్చడం కాదు కట్టడం నేర్చుకోండి. అబద్ధాలు చెప్పడం కాదు.. అభివృద్ధి చేయడం నేర్చుకోండి.' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## 90 శాతం వడ్డీ మాఫీ...

## ఆస్తి పన్ను బంపర్ ఆఫర్..

హైదరాబాద్ : తెలంగాణలో మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ఆస్తిపన్ను బకాయిల వడ్డీని 90శాతం మాఫీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వన్ టైమ్ సెటిల్మెంట్ స్కీమ్ (ఓటీఎస్)ను అమల్లోకి తెచ్చింది. 2024–25 ఆర్థిక సంవత్సరం వరకు మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థలకు చెల్లించాల్సిన బకాయిలన్నీటిని ఒకేసారి చెల్లించిన వారికి 90 శాతం వడ్డీని మాఫీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఇప్పటికే ఆస్తి పన్ను బకాయిలను వడ్డీతో సహా చెల్లించిన ఇంటి యజమానులకు వచ్చే ఏడాది ఆస్తిపన్నుల్లో 90 శాతం వడ్డీ మాఫీని వర్తింపజేస్తూ మిగిలిన పన్నులను వసూలు చేయాలని సూచించింది.2024–25 ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరడంతో మున్సిపల్ అధికారులు ఆస్తిపన్ను వసూలుకై ప్రత్యేక చర్యలు చేపట్టారు. పన్ను బకాయి దారులకు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు రెడ్ నోటీసులు జారీ చేసి, ఆస్తిపన్ను వసూలు చేస్తున్నారు.రెడ్ నోటీసులు జారీ చేసినా స్పందించని బకాయిదారుల ఆస్తులు సీజ్ చేసి మున్సిపల్ పరంగా సేవలను నిలిపివేస్తున్నారు. నల్లా కనెక్షన్లు తొలగిస్తున్నారు. ఇప్పటికే కరీంనగర్లో ఓ థియేటర్, పార్క్, పలు షాపులు, ఇళ్లను సీజ్ చేశారు.సెలవు రోజుల్లో సైతం పన్నువసూళ్ళపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. బకాయి వసూళ్ళకు హైదరాబాద్ తరహాలో వడ్డీ మాఫీ పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.దీంతో ప్రభుత్వం వడ్డీ మాఫీ పథకాన్ని గ్రేటర్ హైదరాబాద్ తరహాలో రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు వర్తింపజేసింది. ఈ పథకాన్ని మార్చి మొదటి వారంలో ప్రకటిస్తే ఇప్పటి వరకు చాలా మేరకు వడ్డీ మాపీ పథకాన్ని సద్వినియోగం చేసుకొని పన్నులు చెల్లించేవారు. నెలాఖరులోగా ఆర్థిక సంవత్సరం ముగియనుండగా ఐదు రోజుల గడువుతోనే ఈ వడ్డీ మాఫీ పథకాన్ని అమల్లోకి తేవడంతో ప్రజల నుంచి ఆశించిన మేరకు స్పందన రాకపోవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతుంది.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రెండు నగర పాలక సంస్థలతోపాటు 12 మున్సిపాలిటీలు ఉన్నాయి. జమ్మికుంట, హుజూరాబాద్ రెండు మున్సిపాలిటీల్లో మినహా ఎక్కడా ఆస్తి పన్ను పూర్తి స్థాయిలో వసూలు కాలేదు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంతోపాటు చాలా ఏళ్ళ నుంచి బకాయిపడ్డ వారు ఉన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఈ ఆర్థిక సంవత్సరం ముగింపు వరకు 52 కోట్ల రూపాయల ఆస్తిపన్నులు వసూలు కావాల్సి ఉంది.కానీ ఇప్పటివరకు కేవలం 65 శాతం సుమారు 34 కోట్ల రూపాయల మేర ఆస్తి పన్నులు వసూలయ్యాయి. మిగిలిన 18 కోట్లలో బకాయిలే ఎక్కువగా ఉండడంతో 90 శాతం వడ్డీ మాఫీ పథకాన్ని అమలులోకి తేవడంతో బల్దియా ఆదాయం ఐదు కోట్ల నుంచి ఎనిమిది కోట్ల మేరకు తగ్గుతుందని అంచనా వేస్తున్నారు.ఇప్పటి వరకు వడ్డీతో కలిపి ఆస్తిపన్నులు చెల్లించిన ఇంటి యజమానులకు వచ్చే ఆర్థిక సంవత్సరంలో వడ్డీలోని 30 శాతం ఆస్తిపన్ను చెల్లించినట్లుగా జమ చేయాల్సి ఉండడంతో మరో కోటి రూపాయల మేరకు ఆదాయం తగ్గవచ్చని భావిస్తున్నారు. బకాయిలపై వడ్డీ మాఫీ పథకంతో ఎక్కువగా లబ్ది పొందేది.నగరపాలక సంస్థ పరిధిలోని ప్రజలేనని, మిగిలిన మున్సిపాలిటీల్లో అంతగా ప్రభావం ఉండదని చెబుతున్నారు.కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఇంకా 38,654 మంది తమ ఆస్తిపన్నులను చెల్లించాల్సి ఉంది.

## కళ్యాణ్ జ్యువెలర్స్

# నూతన శాఖ ను ప్రారంభించిన అక్కినేని నాగార్జున

**షణ్ముఖ వెలుగు చందా నగర్ ప్రతినిధి మార్చి 28:** చందానగర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన కళ్యాణ్ జ్యువెలర్స్ షోరూమ్ వారి 425 వ నూతన శాఖ ను ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన కింగ్ అక్కినేని నాగార్జున కళ్యాణ్ జ్యువెలర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమేష్ కళ్యాణరామన్ మాట్లాడుతూ నూతన షోరూమ్ ను ప్రారంభించుకోవడం సంతోషకరంగా ఉందని అన్నారు నూతన షోరూం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని మెగా-లాంచ్ ఆఫర్‌ల ను ప్రకటించిన కళ్యాణ్ జ్యువెలర్స్ భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన , ప్రముఖ ఆభరణాల బ్రాండ్‌ల లో ఒకటైన కళ్యాణ్ జ్యువెలర్స్ హైదరాబాద్ లోని చందా నగర్ లో తమ షోరూం కింగ్ నాగార్జున చేతుల మీదగా ప్రారంభించుకోవడం సంతోషకరంగా ఉంది అని రమేష్ కళ్యాణరామన్ అన్నారు

హీరో నాగార్జున మాట్లాడుతూ కళ్యాణ్ జువెలర్స్ షోరూం




ప్రారంభోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు అలాగే ట్రస్ట్ ఏజ్ ఎవ్రీథింగ్ అనే కంపెనీ సిద్ధాంతానికి అనుగుణంగా వారు చెబుతున్న నిబద్ధత పరిశ్రమలో వారిని ప్రత్యేకంగా నిలబెట్టింది ఈరోజు మీ




అందరిని కలుసుకునే అవకాశం లభించినందుకు నాకు చాలా సంతోషకరంగా ఉంది మరియు నూతన షోరూమ్ ఏర్పాటు చేసుకున్నటువంటి కళ్యాణ్ జువెలర్స్ సభ్యులందరికీ శుభాకాంక్షలను తెలియజేశారు

# రంజాన్ పండుగకు ఇబ్బందులు లేకుండా వసతుల కల్పన

**జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి**

**షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి మార్చి 28:** రంజాన్ పండుగను పురస్కరించుకొని మసీదు వద్ద ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు వసతులను కల్పిస్తామని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రత్యేక ప్రార్థనలు వేడుకల నిర్వహణకు ఎటువంటి సమస్యలు లేకుండా అన్ని సౌకర్యాలను జిహెచ్ఎంసి పరంగా కల్పిస్తామన్నారు. జోన్ పరిధిలోని మాదాపూర్ డివిజన్ కాకతీయ హిల్స్ అలంగీర్ మసీదును అధికారుల బృందం, మసీద్ ట్రస్ట్ సభ్యులతో కలిసి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మసీదు వద్ద ప్రత్యేక పారిశుధ్య చర్యలను చేపట్టాలని పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు వీధి దీపాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని గుంతలు పడ్డ రహదారులకు తక్షణ మరమ్మతులు పూర్తి చేయాలని సూచించారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని పెద్ద సంఖ్యలో మసీదుకు ప్రార్థనలు చేసేందుకు ముస్లింలు వచ్చే అవకాశం ఉన్నందున



అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఆదేశించారు. కాకతీయ హిల్స్ రోడ్ నెంబర్ 11 నుంచి శ్రావణి హాస్పిటల్ గుట్టల బేగంపేట్ వరకు అనుసంధాన రహదారి నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని నాణ్యతతో సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన స్పష్టం చేశారు. పనులపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని



పేర్కొన్నారు మియాపూర్ లో ఉన్న చెరువులు పెదకుడి చెరువు, పటేల్ చెరువు, కుడికుంట చెరువులను పరిశీలించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు

ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ మోహన్ రెడ్డి ఏసిపి నాగిరెడ్డి డి ఈ శ్రీదేవి వైద్యాధికారి డాక్టర్ రవి ఏఈ ప్రశాంత్ ఈద్గా కమిటీ ప్రతినిధులు రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## 200 కుటుంబాలకు రంజాన్ తోఫా అందించిన మాజీ సర్పంచ్ పుష్ప బాలకిషన్ గౌడ్



**షణ్ముఖ వెలుగు బచ్చన్నపేట ప్రతినిధి మార్చి 28:** జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశమని బచ్చన్నపేట మాజీ ఎంపిటిసి మాజీ సర్పంచ్ పుష్ప బాలకృష్ణ గౌడ్ అన్నారు,

హితాన్ని బోధించే పండుగ రంజాన్.ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండగకు కావాల్సిన సామాగ్రిని ఇవాళ పంపిణీ చేశారు. మండల కేంద్రంలో మసీదులో శుక్రవారం ప్రార్ధన అనంతరం 200 ముస్లిం కుటుంబాలకు అందజేశారు, ఈ సందర్భంగా పుష్ప బాలకిషన్ గౌడ్ మాట్లాడుతూ.. మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ రంజాన్ మాసంలో నెల రోజులపాటు ఎంతో నియమనిష్ఠలతో ముస్లిం సోదరులు కఠిన ఉపవాస దీక్ష ఆచరించి అల్లాహ్ కృపకు పాత్రులవుతారన్నారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశమని ఆయన అన్నారు. మనిషిలోని చెడు భావాల్ని, అధర్మాన్ని,ద్వేషాన్ని రూపు మాపుతూ మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్ అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ గౌస్, సంషీర్,అజీమ్, జావిద్, జహంగీర్, షాకీర్, రామకృష్ణ, షబ్బీర్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి పండగలు ప్రతీకలు

**పెబ్బేరు ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**



**షణ్ముఖ వెలుగు. పెబ్బేరు మండల ప్రతినిధి మార్చి 28:** మతసామరస్యానికి పండుగలు ప్రతీకలుగా మిగులు తాయని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ తరపున పెబ్బేరు మండల కేంద్రంలోని మసీదులో ప్రభుత్వం తరపున సహారా ఫంక్షన్ హాలు లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే పండ్లను తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.హిందూ ముస్లిం తేడా లేకుండా ఇలాంటి పండుగలు కలిసి జరుపుకోవడం ఐక్యతకు నాందిగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## పుల్ల కుమార స్వామికి కాకతీయ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి మార్చి 28:** కమలా పూర్ మండలం స్థానిక అంబేద్కర్ నగర్ కు చెందిన పుల్ల కుమారస్వామి కి కాకతీయ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది. పుల్ల కుమార స్వామి ఆచార్య పంతంగి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో పిహెచ్ డి పూర్తి చేసిన సందర్భంగా ఆయనకు డాక్టరేట్ ప్రధానం చేసినట్టుగా కాకతీయ యూనివర్సిటీ తెలియజేయడం జరిగింది పుల్ల కుమారస్వామి కి డాక్టరేట్ ప్రధానం చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.డాక్టరేట్ పొందిన డాక్టర్ పుల్ల కుమారస్వామి ని అల్ ఇండియా యూనివర్సిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ పుల్ల శ్రీనివాస్ పుల్ల నవీన్ , పుల్ల



వర్షిత్ లు డాక్టరేట్ పొందిన సందర్భంగా శాలువాతో సత్కరించారు . డాక్టర్ పుల్ల కుమారస్వామి ని ఆదర్శంగా తీసుకుని ఇంకా కమలా పూర్ మండల విద్యావంతులు పిహెచ్ డి లు చేయాలని పుల్ల శ్రీనివాస్ ఆకాంక్షించారు.

## అర్హులైన పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందాలి

**... మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి**




**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి మార్చి 28:** ఆలేరు పట్టణానికి చెందిన అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు తదితర సంక్షేమ ఫలాలు అందించాలని మాజీ ఎమ్మెల్సీ, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు అన్నారు. సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన పాదయాత్రలో భాగంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అర్హులైన పేదలు సంక్షేమ పథకాలు అందక అనేక ఇబ్బందులు ఎదుర్కోవటం బాధాకరమన్నారు. వెంటనే సంక్షేమ పథకాలు పేదలకు అందే విధంగా చర్యలు చేపట్టాలని, అలాగే ఆలేరు పట్టణంలో స్థిర నివాసం ఉంటున్న స్థలం లేని పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని అదేవిధంగా స్థలం ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటు పడుతుందని పేర్కొన్నారు. మండే ఎండలను సైతం లెక్కచేయకుండా ప్రజల సమస్యలు పరిష్కరించాలని పాదయాత్ర నిర్వహిస్తున్న పాదయాత్ర బృంద సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం, పట్టణ కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యుడు ఎంఏ ఇక్బాల్, మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, పాదయాత్ర బృందం సభ్యులు ఎంఏ ఇక్బాల్, మొరిగాడి రమేష్, వడ్డేమాన్ బాలరాజ్, బొప్పిడి యాదగిరి, కాసుల నరేష్, మొరుగాడి మహేష్, మొరిగాడి అజయ్, చెక్క పరశురాములు, వడ్డేమాన్ విప్లవ కుమార్, యాసారపు ప్రసాద్, మొరిగాడి స్వరూప, అయిలి చంద్రకళ, మొరిగాడి మంజుల, అంజమ్మ, మొరిగాడి అనిత, పార్టీ సీనియర్ నాయకుడు మొరిగాడి చంద్రశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జూకంటి పౌలు, ఎస్ఎఫ్ఐ మాజీ మండల కార్యదర్శి చెన్న రాజేష్, మల్లేశం, కటకం సుదర్శన్, బర్ల సిద్ధులు, నాగరాజు, మాధవి, నవీన్, సుధగాని సత్యరాజయ్య, పిక్క గణేష్, బండ శ్రీనివాస్, మిట్ట శంకరయ్య, ఘనగాని రాజు, రాచర్ల సిద్ధులు, సూదగాని నరేందర్, ఘనగాని భాగ్యమ్మ, శ్రీలత, మొరిగారి మహాలక్ష్మి, సువర్ణ, ఎలగందుల లక్ష్మి, అంగిరేకుల భాగ్య, మైలారం కళ్యాణి, కందుల విజయ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## నేరెళ్ల గ్రామంలో అగ్ని ప్రమాదం

**తక్షణమే స్పందించిన అగ్నిమాపక సిబ్బంది**





**షణ్ముఖ వెలుగు కమలా పూర్ మండల ప్రతినిధి మార్చి 28:** కమలా పూర్ మండల పరిధిలోని నేరెళ్ల గ్రామంలో కల్లు మండువా వద్ద ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం చోటుచేసుకుంది... ఈ ప్రమాదంలో సుమారు ఐదు తాటి చెట్లు మంటల్లో కాలిపోయినాయనే సమాచారం అందుకున్న సీఐ హరికృష్ణ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు.. తక్షణమే స్పందించిన అగ్నిమాపక సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు త్రుటిలో పెనుప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు

## మహిళ హత్య కేసు ఛేదించిన సనత్ నగర్ పోలీసులు



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి మార్చి 28:** షాపూర్ నగర్ డీసీపీ కార్యాలయంలో డిసిపి సురేష్ కుమార్ నిర్వహించిన మీడియా సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం, సనత్ నగర్ పరిధిలో మహిళ దారుణ హత్యకు గురైన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. మార్చి 26 వ రాత్రి ఎర్రగడ్డ లోని సబా రిఫ్రిజిరేటర్ వర్క్స్ యజమాని షేక్ నయీం అనే వ్యక్తి 100 నంబర్ కు కాల్ చేసి తన షాపు ఎదురుగా ఉన్న రోడ్డు పక్కన, ఓ మహిళ నగ్న స్థితిలో మృతి చెందిందని పోలీసులకు సమాచారం అందించాడు. సమాచారం అందుకున్న సనత్ నగర్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న దర్యాప్తు చేపట్టారు. విచారణలో మృతురాలు,నిందితుడు మద్యం సేవించి ఇద్దరు అంగీకారంతో సాయంత్రం సమయంలో రోడ్డు పక్కన వాహనం అడ్డుగా పెట్టుకొని శారీరక సంబంధం కలిగి ఉన్నారని గుర్తించారు. దాదాపు గంటన్నర పాటు వారు కలిసి ఉండగా, హఠాత్తుగా నిందితుడు ఆమె ఛాతి పై కూర్చొని, పిడిగుద్దులు తో తీవ్రంగా కొట్టడంతో ఆమె స్పృహ తప్పి అక్కడికక్కడే మరణించింది. షేక్ నయీం ఫిర్యాదు మేరకు సనత్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. మార్చి 28వ తేదీ ఉదయం శోభన బస్ స్టాండ్ వద్ద పోలీసులు అతన్ని అరెస్టు చేశారు. నిందితుడు కోమ్మరాజు కనకరాజు అలియాస్ రాజుగా గుర్తించారు. ఇతను జనగామ కూడా జిల్లా బచ్చన్నపేట గ్రామానికి చెందిన వాడిగా గుర్తించారు. ఈ కేసును సమర్ధవంతంగా ఛేదించినందుకు సనత్ నగర్ పోలీసులను బాలానగర్ డీసీపీ అభినందించారు.

## బస్సు ఢీకొని గృహిణి మరణం



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి మార్చి 28:** కోంపల్లి బ్రిడ్జి కింద పిల్లర్ నెంబర్ 8 సమీపంలో గల యూ టర్న్ వద్ద బాదం సుజాత వయసు 50 సంవత్సరాలు గృహిణి సొంత గ్రామమైన అంబాల గ్రామం గుండాల మండలం యాదాద్రి జిల్లా నుండి కొంపల్లి లోని వారు ఉంటున్న సాయిబాబా నగర్ కాలనీకి వెళ్దామని కొంపల్లి లో దిగి వెళ్తుండగా సుమారు మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో వెనక నుండి బస్సు ఢీ కొట్టి మహిళ పై నుండి బస్సు వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందింది. బస్సు డ్రైవర్ అక్కడి నుండి బస్సు వదిలేసి పారిపోయాడు. మృతురాలికి ఇద్దరు ఆడపిల్లలు, ఒక అబ్బాయి భర్త దశరథ రెడ్డి ఫిర్యాదు మేరకు పెట్ బషీరాబాద్ పోలీస్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు

## సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సేవలు అభినందనీయం: కెపి.వివేకానంద్



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి మార్చి 28:** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో "కుత్బుల్లాపూర్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్" నూతన కార్యవర్గం సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులకు శుభాకాంక్షలను తెలియజేశారు. కుత్బుల్లాపూర్ గ్రామ సమస్యలను తమ సమస్యలుగా భావించి సమస్యల పరిష్కారం కోసం పనిచేసే సీనియర్ సిటిజన్స్ సభ్యుల సేవలు అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎస్. నరసింహారెడ్డి, సలహాదారులు జి. బలవంత రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్ది మల్లేశం, కోశాధికారి ఆర్. మురళి గౌడ్, ముఖ్య ఉపాధ్యక్షులు లింగం గౌడ్, ఉపాధ్యక్షులు ఎన్. నాగేష్ కుర్మ, సమీక్ష కార్యదర్శి సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మణాచారి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి ని కలిసిన నాగపురి కుటుంబం



**షణ్ముఖ వెలుగు కాప్రా ప్రతినిధి మార్చి 28:** సిఎం రేవంత్ రెడ్డి ని బడ్జెట్ సందర్భంగా అసెంబ్లీలో మర్యాద పూర్వకముగా కలిసిన మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్ కుమార్ మొట్ట మొదటిసారిగా భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రం చేసిన బీసీ కుల గణన తో పాటు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ఆమోదం పొందడంలో ముఖ్యపాత్ర పోషించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నియోజకవర్గానికి సంబంధించిన పలు కార్యక్రమాలు భవిష్యత్తు కార్యాచరణ గురించి ముఖ్యమంత్రి తో చర్చించారు

## కోరుట్ల పోలీసు స్టేషన్ సమీపంలో పేకాట స్థావరంపై సిసిఎస్ పోలీసుల దాడులు



**షణ్ముఖ వెలుగు రూరల్ ప్రతినిధి మార్చి 28:** కోరుట్ల పోలీస్ స్టేషన్ సమీపంలో ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నారన్న సమాచారం తో శుక్రవారం సిసిఎస్ పోలీసు లు దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ. 22920 రూపాయలు, ఆరు మొబైల్ ఫోన్స్ ను సీజ్ చేసినట్లు తెలిపారు. పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని కోరుట్ల పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేశారు. .జిల్లా ఎస్పీ ఆదేశాలతో అక్రమ,అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి,పక్క సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు సిసిఎస్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

## బీజేపీ లో చేరిన గొల్లపల్లి దొనకంటి తేజ శ్రీ



**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి మార్చి 28:** ఎల్లారెడ్డి పేట మండలంలోని గొల్లపల్లి కి చెందిన జొనకంటి తేజ శ్రీ బిజెపి పార్టీలో చేరారు. ఎల్లారెడ్డి పేట మండల బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అరుణ ఆధ్వర్యంలో చెన్నమనేని వికాస్ రావు సతీమణి దీప తేజ శ్రీకి బీజేపీ పార్టీ కండువా కప్పి పార్టీలో కి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తేజశ్రీ మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో బీజేపీ అధికారంలోకి వచ్చేలా పని చేస్తానని అన్నారు. తనను పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా,మండల బీజేపీ పార్టీ నాయకులకు,మహిళా మోర్చా నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పి ని కలిసిన ఎల్లారెడ్డి పేట మండల జర్నలిస్టులు



**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి మార్చి 28:** ఎల్లారెడ్డి పేట ప్రెస్ క్లబ్ సభ్యులు నూతనంగా బదిలీపై వచ్చిన రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ గితే ను కలిశారు. జనం కోసం జర్నలిస్టు అనే నినాదం తో ఎల్లారెడ్డి పేట ప్రెస్ క్లబ్ చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు గురించి తెలిపారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు ఎస్పీ ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గౌరి శంకర్, అనిల్, షరీఫ్, కిషోర్,చందు, రవికాంత్ పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న గంగ దారి సుధీర్ కుమార్



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి మార్చి 28 :**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలానికి చెందిన న్యాయవాది రవి కుమార్ బిసి కాలనీలో నిర్మించుకున్న నూతన గృహప్రవేశానికి శుక్రవారం భారత్ విభూషణ్ జాతీయ స్థాయి అవార్డు గ్రహీత గంగ దారి సుధీర్ కుమార్ హాజరయ్యారు. సుధీర్ కుమార్ ఈ సందర్భంగా రవి కుమార్ కు శుభాభివందనాలు తెలుపుతూ పట్టు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియరు జర్నలిస్ట్ దూడల సాగర్, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం కై కేంద్రంపై

# ఒత్తిడి తెచ్చే బాధ్యత మీది - ఉద్యమించే బాధ్యత మాది

రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ అజాది ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కూడికల భాస్కర్

ఈ నెల 31 న ఢిల్లీలో జక్కని సంజయ్ ఆమరణ నిరాహార దీక్ష

ఢిల్లీ దీక్షకి మద్దతుగా హుజురాబాద్ లో రిలే నిరాహార దీక్ష

రిలే నిరాహార దీక్షని విజయవంతం చేయండి

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి మార్చి 28** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని చేసిన తీర్మానం పార్లమెంటులో ఆమోదం పొందేలా భవిష్యత్తు కార్యాచరణ కోసం హుజురాబాద్ లోని బీసీ ఆజాది ఫెడరేషన్ కార్యాలయం లో బీసీ ఆజాది ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ చిలుక మారి శ్రీనివాస్ అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ నాయకులు పాల్గొన్నారు.బీసీ అజాది ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూడి కాల భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ బీసీ రిజర్వేషన్ లో స్థానిక సంస్థల్లో బి.సి.లకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లలో 42 శాతం రిజర్వేషన్లు బిల్లు అఖిలపక్షం తో ఢిల్లీ వెళ్లి కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి పార్లమెంట్ లో ప్రవేశపెట్టి దీని షెడ్యూల్ 9 లో పొందు పరిస్తే తప్ప న్యాయపరమైన ఇబ్బందులు కాకుండా ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ వేదికగా కూర్చొని కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి ఈ బిల్లు పార్లమెంట్ లో పాస్ అయ్యేంత వరకు కదల వద్దన్నారు. దీనికి ఉదాహరణగా జయలలిత గతంలో తమిళనాడు బీసీల కొరకు తమిళనాడు నుండి అఖిలపక్షాన్ని తీసుకొని వచ్చి ఢిల్లీలోనే ఉండి ఇక్కడ బిల్లు పాస్ అయ్యేంతవరకు తమిళనాడు బీసీ రిజర్వేషన్ బిల్లు పాస్ అయ్యేంతవరకు ఇక్కడే ఉన్నారన్న విషయాన్ని గుర్తు చేశారు.అలాగే కేంద్ర ప్రభుత్వం చట్టసభలలో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని, దేశ వ్యాప్తంగా సమగ్ర కుల గణన ను చేపట్టాలని డిమాండ్ చేశారు.

మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలని, విద్య, ఉద్యోగాలలో బీసీలకు 50 శాతం



రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. కేంద్రంలో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, బీసీ విద్యార్థులకు 100 శాతం ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వాలని అన్నారు. జాతీయ స్థాయిలో ఓబీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, ఈడబ్ల్యుస్ రిజర్వేషన్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## కరీం నగర్ జిల్లాలో నిబంధనలు

# పాటించని స్కానింగ్ సెంటర్ లపై చర్యలు తీసుకోవాలి

ఎఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బ్రాహ్మణ పల్లి యుగేందర్

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు మార్చి 28:** జిల్లాలోని ప్రైవేట్ స్కానింగ్ సెంటర్ లలో అక్రమ దందా నడుస్తుందని కొంతమంది స్కానింగ్ సెంటర్ల నిర్వహకులు వైద్యులు కలిసి స్కానింగ్ లో ఆడపిల్ల అని తెలుసుకొని గుట్టు చప్పుడు కాకుండా గర్భంలోనే బిడ్డను మాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని అరికట్టడంలో వైద్యశాఖ అధికారులు పూర్తిగా విఫలం చెందారని అన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని స్కానింగ్ సెంటర్ లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ కలిసి ఏఐవైఎఫ్ బృందం వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా బ్రాహ్మణ పల్లి యుగంధర్ మాట్లాడుతూ కరీంనగర్ నగరంలో రోగుల సంఖ్య తక్కువ ఉండి ఆదాయం లేని కొన్ని నర్సింగ్ హెూం లలో, ఫెర్టిలిటీ కేంద్రాల్లో గుట్టు చప్పుడు కాకుండా ఈ అక్రమ దందా కొన్నాళ్లుగా సాగుతుందని అన్నారు. పేద, మధ్యతరగతి ప్రజల నుండి డబ్బులు దోచుకుంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో విస్తృత తనిఖీలు వైద్యశాఖ, పోలీస్, రెవెన్యూ శాఖలు తనిఖీలు చేసి సీజ్ చేయాలని తనిఖీలు నిరంతరం కొనసాగించాలని డబ్బుల కోసం మధ్యవర్తులు గా వ్యవహరిస్తున్న ఆర్ఎంపి, పిఎంపీలు లింగ నిర్ధారణ పరీక్షలకు సహకరిస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

రోగుల వద్ద ఆసుపత్రులు ఎక్స్ రే లో కమిషన్, ఎం ఆర్ ఐ స్కానింగ్ లో కమిషన్, రక్త పరీక్షలలో కూడా కమిషన్, ఆర్ఎంపీ లకు కమిషన్ ప్రత్యేక ప్యాకేజీల పేరుతో రోగులను ఆకర్షించడానికి అనేక రకాల స్కీములు పెడుతూ ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్న పట్టించుకునే నాధుడే కరువైనాడని విమర్శించారు.

ఈ మధ్యకాలంలో జిల్లాలో అవినీతి స్కానింగ్ సెంటర్ల



మోసాలను అరికట్టి వాటిపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని యుగంధర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు చెంచల మురళి కార్యవర్గ సభ్యులు శ్రావణ్, అఖిల్, రాజు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో

# వల్లంపల్లి లో ఈజిఎస్ సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి మార్చి 28:** ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ సహకారం తో వల్లంపల్లి గ్రామంలో 28 లక్షల ఈజిఎస్ నిధులతో సీసీ రోడ్ల పనులను కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన గ్రామ ప్రజలు, కుల పెద్దలు, యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు.., ఎన్నో ఏళ్ల కలగా మిగిలిన ఎస్ ఆర్ఎస్పి కెనాల్ వద్ద కరెంట్ సబ్ స్టేషన్ నుండి శ్రీ లక్ష్మి వెంకటేశ్వర దేవస్థానం వరకు సీసీ రోడ్డు ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను అడగగానే వెంటనే నిధులు విడుదల చేసి అభివృద్ధికి సంహరించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ లాంటి దయా హృదయుడు నాయకుడు కావడం నియోజకవర్గ ప్రజలు ఎంతో అదృష్టవంతులు అని సంతోషం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాయిని గంగారెడ్డి, వెల్మ నవీన్ రెడ్డి, జిల్లా రమేష్, సి హెచ్ రాజేశ్వర్, గౌరి దశరథం, దర్శనాల లక్ష్మి నర్సయ్య, సందేలా తిరుపతి,ధనిశెట్టి రాజన్న,



కొప్పెల కృష్ణ రెడ్డి, రాజగౌడ్, సత్తన్న, గ్రామ ప్రజలు నాయిని రవి, వెల్మ స్వామి రెడ్డి, బద్దం రాజేశ్వరి రెడ్డి, కోప్పేల జలంధర్ గంగరాజాం, నరేందర్, కుంట శ్రీను, రాజన్న, ఎం గంగాధర్, లక్ష్మణ్, కృష్ణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## సిఎం డిప్యూటీ సీఎం వివిధ పార్టీలకు

# కృతజ్ఞతలు తెలిపిన మేడిపల్లి మండల ఎస్సీ నాయకులు



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి మార్చి 28:** ఎస్సీ వర్గీకరణ బిల్లు మొట్టమొదటగా తెలంగాణ లో అమలైన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వైద్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అడ్లూరి లక్ష్మణ్ టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ మాజీ మంత్రి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎమ్మెల్యేలను కలిసి ధన్యవాదాలు తెలిపిన మేడిపల్లి మండలం అంబేద్కర్ సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే మొట్ట మొదటగా అమోదం తెలపడం ఆనందంగా ఉందన్నారు. 30, సంవత్సరాలుగా సాగిన ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో



తగిన ఫలితం దక్కిందని అన్నారు. భవిష్యత్తులో మాదిగ మాదిగ ఉప కులాల విద్యార్థులకు విద్యా, ఉద్యోగ రంగాలలో అనేక అవకాశాలు వస్తాయని తెలిపారు. వర్గీకరణ బిల్లు ఆమోదించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బిఆర్ఎస్ పార్టీ బీజేపీ పార్టీ ఎమ్మెల్యే లను కలిసి ధన్యవాదాలు తెలియజేశారు



ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్. ఉమ్మడి మేడిపల్లి మండలం తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు బంగారు దీపక్. భీమారం మండల ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి మాకులి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు